# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 219 | సోమవారం 30-12-2024 | పేజీలు : 8 | వెల-6


## 'మన్ కీ బాత్'లో

### అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమం

తాజా ఎపిసోడ్ లో సినిమా రంగం గురించి మాట్లాడిన ప్రధాని

తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన




ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన క ృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు.వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

-మిగతా2లో



# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నీటిపారుదల శాఖపై సమీక్ష

ప్రతి ఎకరాలకు నీళ్లిచ్చేలా ప్రణాళిక

సముద్రంలో వృధాగా కలిసే నీటిని మళ్లించే బ ృహత్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు

కేంద్రం సాయం తీసుకోవాలని నిర?యం

2లో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో నీటిపారుదల శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి... రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు భారీ ప్రణాళికలను అమలు చేయాలని నిర?యించారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుందని, పోలవరంతో ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, క ృషా?, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కూడా లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు తెలిపారు.

గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టీఎంసీల నీరు వ ృధాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటి నుంచి 280 టీఎంసీలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... క ృషా? డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ది చేకూర్చేందుకు కార్యచరణ తీసుకువస్తున్నట్టు వివరించారు.

# భలే బ్రదర్స్

చోరీలు చేస్తూ పోలీసులకు మస్కా కొడుతున్న కవలలు!

మధ్యప్రదేశ్‌లో చోరీలు చేస్తూ చాకచక్యంగా తప్పించుకుంటున్న కవల సోదరులు

భలే బ్రదర్స్ ఆట కట్టించిన మౌగంజ్ సిటీ పోలీసులు

సోదరుడు సౌరభ్ వర్మ అరెస్టుతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన సంజీవ్ వర్మ




కొన్నేళ్లుగా వరుస దొంగతనాలు చేస్తూ చాకచక్యంగా తప్పించుకు తిరుగుతున్న భలే బ్రదర్స్ (కవల సోదరులు) ఆట కట్టించారు మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ సిటీ పోలీసులు. సౌరభ్ వర్మ, సంజీవ్ వర్మ దొంగతనాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

## కోనేరు హంపికి ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు




## గత పాలకులు మూడు ముక్కలాటాడి రాజధానిని నాశనం చేశారు: మంత్రి నారాయణ

నరేడ్కో డైరీ 2025ను ఆవిష్కరించిన మంత్రి నారాయణ

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారన్న మంత్రి నారాయణ

భవన నిర్మాణాలు, లే అవుట్‌లకు అనుమతులను సులభతరం చేస్తూ త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామన్న మంత్రి నారాయణ




# దక్షిణ కొరియాలో తీవ్ర విషాదం

## కుప్పకూలిన విమానం..

ముయాన్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ సమయంలో ప్రమాదం

62 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

ప్రమాద సమయంలో విమానంలో 181 మంది

ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవడంతో ప్రమాదం జరిగినట్టు అనుమానాలు



# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు

### ప్రాజెక్టు వివరాలు

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టీఎంసీల నీటిని వినియోగించవచ్చు.

దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని క ృష్ణా? నదికి తరలిస్తారు. క ృష్ణా? నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు.

బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, %ూ=దీజ%, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

### కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలు

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ద ృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది.

ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు.

# 'మన్ కీ బాత్'లో

## అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

# దక్షిణ కొరియాలో తీవ్ర విషాదం..

దక్షిణకొరియాలో ఘోర ప్రమాదం జరిగింది. ల్యాండింగ్ సమయంలో ఓ విమానం అదుపుతప్పింది. రన్ వే చివరికి దూసుకెళ్లి గోడను ఢీ కొట్టింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడి పేలిపోయింది. సౌత్ జియోల్లా ప్రావిన్స్‌లోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం ఉదయం జరిగిందీ ఘోరం. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బందితో పాటు మొత్తం 181 మంది ప్యాసింజర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అందులో 62 మంది మ ృతి చెందినట్టు తేల్చారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరణాల సంఖ్య మరింత పెరగవచ్చని తెలుస్తోంది.

థాయ్‌లాండ్ నుంచి వచ్చిన 'జెజు ఎయిర్ ఫ్లైట్ 2216' ఈ ప్రమాదానికి గురైంది. ఎయిర్‌పోర్ట్ ఎమర్జెన్సీ సిబ్బంది తక్షణమే రెస్క్యూ చర్యలు చేపట్టి మంటలను ఆర్పివేశారు. కాగా, విమానం ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవడంతోనే విమాన ప్రమాదానికి కారణమని స్థానిక మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

# సీయోను తెలుగు బాప్టిస్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ పోటీలు.



నందికొట్కూర్ డిసెంబర్ 29 పల్లె వెలుగు నందికొట్కూరు ఏబిఎం పాలెం సీయోను తెలుగు బాప్టిస్టు సంఘం క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సంఘం సలహాదారులు కే చిన్న రాజు, అధ్యక్షులు సత్యానందం, ఉపాధ్యక్షులు ఎస్ జయన్న, సెక్రెటరీ ఏసన్న, జాయింట్ సెక్రెటరీ బి రమేష్, ట్రెజరర్ కే ప్రమోద్ కుమార్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని నాగలూటి రోడ్డు లో క్రీడా మైదానంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీయం పాలెం టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, వార్డ్ ఇన్చార్జిలు కళాకర్, కాటేపోగు సన్నీ ( రాజ్ కుమార్ ) తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను సీయోను తెలుగు బాప్టిస్టు సంఘ కాపరి విక్టర్ పాల్ ప్రత్యేక ప్రార్థనతో ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలలో ఏబీయం పాలెం చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని టీములుగా ఏర్పడి క్రికెట్లో తమ ప్రతిభను కనబరిచారు. సాయంత్రం వరకు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్ వేడుకల్లో ఫైనల్ లో వినోద్, సురేంద్ర టీం మరియు కాటేపోగు వంశీ తలపడగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వినోద్ సురేంద్ర టీం గెలుపొందింది. కాటిపోగు వంశీ టీ రన్నర్ గా నిలిచింది. గెలుపొందిన విజేతలను టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కాటేపోగు రాజ్ కుమార్ (సన్నీ )సంఘస్తులు గౌరవ సలహాదారులు చిన్నరాజు, ఎస్ జయన్న, ప్రమోద్ కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత నాయకులు ప్రేమ్ లాల్, కాటేపోగు చిన్న వంశీ , ప్రకాశం, గుండె పోగు కళ్యాణ్,ఏబీయం సంఘం పెద్దలు క ృపానందం,ఏసేపు,దావీదు, నాగ శేషులు, వెంకటరమణ, రామ్మూర్తి, యేసు రత్నం, శ్యామసుందర్, సామేలు, జీవరత్నం, ఇమాన్యుల్ మరియు యవ్వనస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్రవాకం,మొగలిరేకులు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు సినీ,టీవీ సీరియల్ నటుడు సెల్వరాజ్

మహానంది డిసెంబర్ 28 పల్లె వెలుగు
చక్రవాకం,మొగలిరేకులు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు లభించిందని సినీ, టీవీ సీరియల్ నటుడు సెల్వరాజ్ పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20 దాకా సీరియల్లో నటించానని అన్నారు.సీరియల్లతో పాటు,పలు సినిమాల్లో నటించినట్లు తెలిపారు. ఆయనతో పలువురు ఫోటోలు,సెల్ఫీలు దిగారు.



# దివ్యాంగులకు మోటరేజ్ బ్యాటరీ సైకిలు ఇప్పించండి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కార్యాలయంలో డిసేబుల్డ్ రైట్స్ వెలేఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఎంపీ ని కలిసి నంద్యాల జిల్లాలోఉన్న దివ్యాంగులందరికీ బ్యాటరీ మోటార్ సైకిల్లు ట్రైసైకిళ్లు వీల్ చైర్లు కావాలని, దివ్యాంగులకు మోటరేజ్ బ్యాటరీ సైకిల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, దయవుంచి ఎంపీ లాండ్స్ కింద అలింకో వాడితో క్యాంపులు ఏర్పాటు చేసి ఇప్పించగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.స్పందించిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కచ్చితంగా తొందరలోనే దివ్యాంగుల కు ట్రై సైకిల్స్ సమస్యను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వప్నిల్, ఎల్లయ్య, భాష, ఓబన్న, అబ్దుల్ అమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ సేవలు హర్షదాయకం**

**పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



ఏలూరు, చీఫ్ బ్యూరో డిసెంబరు,29: పల్లె వెలుగు గ్రామీణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో విజయవాడ మణిపాల్ హాస్పటల్, జివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. సందరరేగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన సాధారణ వైద్య పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, కంటి పరీక్ష, గుండె పరీక్ష, ఊపిరితిత్తుల, పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.వైద్యులు నిర్వహించే వైద్య పరీక్షల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పేరు పేరున పలకరించి వారు ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డబులేు లేక ఏ ఒక్క పేద వాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఎన్టిఆర్ వైద్య సేవలో ఉన్నప్పటికి వాటిపై సరైన లేని కారణంగా హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందచేసి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు.

గత 4 నెలల క్రితం ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చునని రాష్ట్ర మంత్రి పార్థసారథి అన్నారు .పేద ప్రజలు డబులేు లేక వైద్యనికి దూరం అవ్వకూడదని అన్ని రకాల రోగాలను ఎన్ టి ఆర్ వైద్య సేవలో ప్రభుత్వం పొందుపరిచామని దానిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క రూపాయి కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవ చేశారు .పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అన్నారు.

ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు క ృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు.ఈ కార్యక్రమంలో మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ ప్రతినిధులు,వైద్యులు, తెలుగుదేశం, జనసేన,భాజపా, నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

పల్లె వెలుగు డిసెంబర్ 29
డోన్ డిఎస్పి శ్రీనివాస్ సూచనల మేరకు డోన్ పోలీస్ స్టేషన్లో ఆదివారం పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎస్.ఐ శరత్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ నరేంద్ర కుమార్ లు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, అలాగే నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని రౌడీ షీటర్లకు తెలిపారు.అలాగే తమ కుటుంబాలతోనే ఇంటి దగ్గరే ఉంటూ నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని రౌడీ షీటర్లకు సూచించారు.



డోన్ పట్టణంలో ఎవరైనా సరే నూతన సంవత్సర వేడుకల్లో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లు తీసి శబ్దాలు మరియు అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని సిఐ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను పట్టణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ ప్రజలకు సీఐ సూచించారు.

# భలే బ్రదర్స్....

ఒకరు దొంగతనాలు చేస్తే, మరొకడు వేరేచోట చక్కర్లు కొడుతూ ఆ సీసీ టీవీ ఫుటేజీ చూపించి తప్పించుకుంటారు. వీరిద్దరూ కవలలు అనే విషయం ఆ గ్రామస్తులకు తప్ప బయటి వ్యక్తులకు పెద్దగా తెలియదు.

అందుకే వీరు ఎవరూ గుర్తు పట్టకూడదనే ఉద్దేశంతో కలిసి ఎక్కడికీ వెళ్లరు. ఒకేలాంటి దుస్తులు ధరించడం, ఆహార్యంతో ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు. సౌరభ్ వర్మ దొంగతనాలు చేయడంలో ఆరితేరగా, సంజీవ్ వర్మ పోలీసులను తప్పుదోవ పట్టించడంలో ఆరితేరాడు. అయితే, ఈ నెల 23న మౌగంజ్ సిటీలో ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగలు ఆ ఇంట్లోకి ప్రవేశించి నగలు, నగదు దోచుకెళ్లారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.

వీరిలో సౌరభ్ వర్మ కూడా ఉన్నాడు. ఈ నేపథ్యంలో సోదరుడి కోసం సంజీవ్ వర్మ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. సంజీవ్ వర్మను చూసిన పోలీసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. లోపల ఉన్న నిందితుడు బయటకు ఎలా వచ్చాడో తెలియక ఆశ్చర్యపోయారు. దీంతో పోలీసులు తమదైన స్టైల్‌లో విచారణ చేయగా, తాము కవల సోదరులమని అసలు విషయం బయటపెట్టారు. వారి వద్ద నుంచి లక్షలాది రూపాయల దోపిడీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కోనేరు హంపికి ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు

ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ర్యాపిడ్ ఛాంపియన్ గా నిలిచిన కోనేరు హంపిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. కోనేరు హంపి విజయం దేశానికే గర్వకారణమంటూ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 2024.. భారతదేశ చెస్ క్రీడాకారులకు మరిచిపోలేని సంవత్సరమని చంద్రబాబు పేర్కొన్నారు.

కాగా, కోనేరు హంపికి మంత్రి లోకేశ్ కూడా అభినందనలు తెలిపారు. అసాధారణమైన పట్టుదల, సంకల్పం, నైపుణ్యం హంపి సొంతమని లోకేశ్ ట్వీట్ చేశారు. మరిన్ని విజయాలు సాధించి భావితరాలకు హంపి స్ఫూర్తిగా నిలవాలని లోకేశ్ ఆకాంక్షించారు.

# గత పాలకులు మూడు ముక్కలాటాడి రాజధానిని నాశనం చేశారు: మంత్రి నారాయణ

గత పాలకులు మూడు ముక్కలాటాడి రాజధానిని సర్వనాశనం చేశారని మున్సిపల్ మరియు పట్టణాభివ ృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు. విజయవాడలో నరేడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్) సెంట్రల్ జోన్ డైరీ 2025ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అందరికీ తెలుసునని అన్నారు.

రెండోసారి సీఎం పురపాలక శాఖ తనకు అప్పగించి రియల్ ఎస్టేట్ అభివ ృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు తీసుకొచ్చేందుకు ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. భవన నిర్మాణాలు, లే అవుట్‌లకు అనుమతులను సులభతరం చేస్తూ ఈ నెలాఖరుకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 500 మీటర్ల కంటే పైన నిర్మాణాలు చేసే భవనాలకు సెల్లార్ అనుమతులు ఇస్తున్నామని చెప్పారు.

లే అవుట్‌లలో రోడ్లకు గతంలో ఉన్న 12 మీటర్లను 9 మీటర్లకు తగ్గించామని తెలిపారు. అన్ని అనుమతులు తేలికగా వచ్చేలా సింగిల్ విండో ఆన్‌లైన్ సిస్టమ్ తీసుకొస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరులోగా సింగిల్ విండో విధానం అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. భవన నిర్మాణాలకు 15 రోజుల్లోనే అనుమతులు వచ్చేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. సంక్రాంతి తర్వాత అమరావతిలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే రియల్ ఎస్టేట్ కూడా బాగుండాలని అభిప్రాయపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి నారాయణను నరేడ్కో ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.




# విజయవాడ నగరానికి మాస్టర్ ప్లాన్ రెడీ అవుతుంది : ఎంపి కేశినేని శివనాథ్

## సుబ్బారావు కాలనీ వాసులతో ఎంపి కేశినేని శివనాథ్ సమావేశం

**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 29పల్లె వెలుగు** రానున్న రోజుల్లో విజయవాడ నగరం మరింతగా విస్తరణ కాబోతుందని, దాని సంబంధించి మాస్టర్ ప్లాన్ రెడీ అవుతుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ లో సుబ్బారావు కాలనీ వెలేఫేర్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా అసోసియేషన్స్ సభ్యులు కాలనీలోని రోడ్ల సమస్యతో పాటు మరికొన్ని సమస్యలు ఎంపి కేశినేని శివనాథ్ ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరంలో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ కారణంగా రోడ్లు పాడయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ముందుగా ఎస్.టి.పిలు, రోడ్లపై ద ృష్టి పెట్టినట్లు తెలిపారు. ఆరునెలల్లో నగరంలో గుంతలు లేని రోడ్లను చూస్తారన్నారు. అలాగే ఏడాదిలో డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ సమస్యను ఒక కొలిక్కితీసుకురావటానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కాలనీవాసులు కోరుకునే విధంగా వారి కాలనీలు వుంటాయన్నారు. కాలనీ వాసులంతా కలిసి చేపట్టే నిర్మాణం కాలనీకి ఆర్ధికంగా ఉపయోగపడేదిగా వుండాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అందరూ ఏ సమస్యనైనా మానవీయ కోణం చూడాలన్నారు. విజయవాడను గ్రేటర్ విజయవాడ చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక అని తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల కోసం ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు,దేవినేని అపర?, కాలనీ అధ్యక్షుడు పర్వతనేని రామచంద్ర, సెక్రటరీ రాజారావు, కోశాధికారి వెలగపూడి సుబ్బారావులతోపాటు అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు




## కనకదాసు విగ్రహాన్నీ ఆవిష్కరించిన మంత్రి సవిత .



**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 29 పల్లె వెలుగు** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం హొన్నంపల్లి గ్రామనికి కురుబ కులస్తులు మేరకు తనతండ్రి కీర్తి శేషులు మాజీ మంత్రి యస్ రామచంద్రరెడ్డి జ్ఞాపకార్త%శీ% విగ్రహాన్ని విరాళంగా అందచేసిన మంత్రి సవిత ఈ సందరరేగా నేడు శ్రీ భక్త కనకదాసు విగ్రహన్నీ ఆవిష్కరణ చేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ముఖ్య అతిథిగా హాజరైన హిందూపురం పార్లమెంట్ సభ్యులుబి కే పార్థసారథి ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు..

## 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు... న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి ....... జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా గారు

**కొత్తపల్లి: డిసెంబర్ 29 పల్లె వెలుగు** కొద్ది రోజుల్లో 2024వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2025 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందరరేలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి అనగా 31-12-2024 న ఈ క్రింది తెలిపిన నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు %జజ% కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి.

నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖి చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల న ృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు.అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు.మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు.

మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము.శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బ ృందాలను నియమిస్తామని అన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని,నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూూ% గారు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సవిత .



**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 29 పల్లె వెలుగు** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం కేంద్రం నుండి ఊటుకురు వెళ్లే రహదారి లో జరుగుతున్న పార్ట్ హెూల్ పనులను మంత్రి సవిత పరిశీలించారు అనంతరం ఫైడేటి గ్రామం నందు 3.5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్ని పరిశీలించి త్వరితగతిన పూర్తీ చేయాలని కాంట్రాక్టర్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు ఈ కార్యక్రమంలోపరిగి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీలక్ష్మి నరసింహా స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత

ముదిరెడ్డిపల్లి గ్రామంలో బిటి రోడ్డు ను పరిశీలించిన మంత్రి సవిత అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 29 నంది పత్రిక సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫైడేటి రోడ్ నుండి ఎన్ ముదిరెడ్డి పల్లి గ్రామం వరకు 1 కోటి రూపాయల నిధులతో త్వరలో నిర్మించబోయే బీటీ రోడ్ రహదారిని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పరిశీలించారు అనంతరం పెనుగొండ నియోజకవర్గం లోని పరిగి మండలం మోద పంచాయతీ గోరవనహళ్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు కళ్యాణ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొని మోద పంచాయతీ పుట్టగూర్ల పల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో మంత్రి సవిత మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ధనర్మాసం సందర్భంగా ఘనంగా గోధాదేవి పూజ



మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో కూరపాటి వీధిలో ఉన్న శ్రీ కోదండరామాలయంలో ప్రతి రోజూ ధనుర్మాసం పూజలు అంగరంగ వైభవంగా జరుపుతున్నారు.ఆదివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం మొదలు పెట్టి, పల్లకి సేవ నిర్వహించి , గోదాదేవి పూజ , శ్రీ క ృష? పూజ , అష్టోత్తర శతనామావళి చదివారు.మహిళల ఆధ్వర్యములో గోదాదేవి కి భజన సంకీర్తనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## రేపు నగరపాలకలో సమస్యల అర్జీలు స్వీకరణ




**కర్నూలు పల్లె వెలుగు** ...నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రజలు తమ కాలనీల్లో ఉన్న స్థానిక సమస్యలను తమ ద ృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

# అణు శక్తి కన్నా యువ శక్తి మిన్న

**విజన్ 2047 లక్ష్యంగా యువత పనిచేయాలి.**

**చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి.**

**స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు ):అణు శక్తి కన్నా యువ శక్తి మిన్న అని, 2047 విజన్ లక్ష్యంగా యువత ముందుకు సాగాలని, స్వామి వివేకానంద చూపిన ఆదర్శ బాటలో యువత పనిచేస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు.ఆదివారం నంద్యాల శ్రీ రామకృష? పి జీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ 2024 ఉత్సవ్ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం అన్నారు. చెడు అలవాట్లకు బానిసై మంచి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువత కు ఎంపీ శబరి చూసించారు. ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్నాయని, అగ్రగామి దేశాలకు దీటుగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఇది యువత వల్లే సాధ్యం అని మరువవద్దని ఎంపీ శబరి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని ఈ మంచి అవకాశం యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.

నంద్యాల శ్రీ రామకృష? విద్యా సంస్థల్లో విలువలతో కూడిన విద్య అందించడం సంతోషంగా



ఉందని, వారసత్వ రాజకీయంతో పాటు ఉన్నత చదువు, సంస్కారం, మనో ధైర్యం ఎంతో అవసరం అన్నారు. మా అమ్మ, నాన్నల దీవెనలతో ముందుకు సాగుతున్నానని, నంద్యాల జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరగాలని ఆమె కోరారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన గ్రామ సర్పంచ్ గ్రంధివేముల దరగయ్య.

## ప్రథమ బహుమతి ఆత్మకూరు హనుమాన్ కబడ్డీ జట్టు.



ఆత్మకూరు డిసెంబర్ 29 పల్లె వెలుగు ఆత్మకూరు మండల పరిధిలోని బాపనంతపురం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సంఘ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కబడ్డీ ఫైనల్ మ్యాచ్లో ఆత్మకూరు మరియు ఓంకారం జట్లు తలపడ్డాయి. అందులో మొదటి బహుమతి ఆత్మకూరు హనుమాన్ జట్టు గెలుపొందారు.ద్వితీయ బహుమతి ఓంకారం కబడ్డీ జట్టు,తృతీయ బహుమతి నంద్యాల పాలిటెక్నిక్ కాలేజీ జట్టు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ గ్రంధి వేముల దరగయ్య బహుమతులను అందజేశారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా మొదటి బహుమతి దాతలు 10016/- వేముల వెంకటేశ్వర్లు అడ్వకేట్, బ్రహ్మసాని శివశంకర్ అందజేశారు. ద్వితీయ బహుమతి 5016/- దాతలు ఆవులపాటి పార్థసారధి బాబు అందజేశారు. తృతీయ బహుమతి దాత కీ"శే " భాష పోగుల పెద్ద రంగమ్మ మనుమడు భాష పోగుల దరగయ్య అమలాపురం 3016/- అందజేశారు. గెలుపొందిన వారికి మెడల్స్ పీఈటి పుల్లయ్య ఇంద్రనగర్ గారు అందజేశారు దాతలకు సంఘం తరపున పెద్దలు సంగతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దివ్యాంగుల సమస్య తెలుసుకుంటున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది భాధితులు, ప్రజల నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రాలు స్వీకరించారు.ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇల్లు, కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి వారి వ్యక్తిగత, సామూహిక, గ్రామ సమస్యలు వినతి పత్రాల ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు. జాతీయ రహదారి 167 కే భాదితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు కానాల, రైతునగరం తదితర రైతులను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల రైల్వే స్టేషన్ ముందు చిరు వ్యాపారులకు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చిరు వ్యాపార సంఘం నాయకులు తోట మద్దులు, మాదాల శ్రీనివాసులుకు ఎంపీ శబరి హామీ ఇచ్చారు. ఇలా ఎంపీ శబరి ఇంటికి వచ్చిన వారందరి వినతులు తీసుకొని కొన్ని సమస్యలు ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు సంబంధిత శాఖ అధికారులకు పంపారు. దశల వారిగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీ ఇంటికి వచ్చిన భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.

## సుంకేసుల బ్యారేజీ ద్వార జిల్లాలోని ప్రజలకు త్రాగునీటిని, సాగునీటిని సక్రమంగా అందించండి.

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**



కర్నూలు పల్లె వెలుగు -సుంకేసుల బ్యారేజీ ద్వార కర్నూలు జిల్లాలోని ప్రజలకు త్రాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా నీటిని అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సుంకేసులబ్యారేజీని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సుంకేసుల బ్యారేజీలో చిన్నపాటి లీకేజీలు ఉన్నాయని వాటిని అరికట్టి జిల్లాలోని ప్రజలకు సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు కలవకుండా నీటిని నిల్వ ఉండేలా చర్యలు తీసుకొని జిల్లాలోని ప్రజలకు సక్రమంగా నీటిని అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. 15 రోజుల లోపల ఈ లీకేజీలను అరికడుతామని ఇరిగేషన్ అధికారులు జాయింట్ కలెక్టర్ కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ ఆర్డీవో, కేసి కెనాల్ %ఇజు% ప్రసాదరావు,%ూజు% భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేర సమీక్షా సమావేశం

**కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్**

**విధులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన ...**

**జిల్లా ఎస్పీ.**

**ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తులో బాగా పని చేయాలి.**

కర్నూలు పల్లె వెలుగు ......క్షేత్రస్థాయి అధికారుల నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేయడం వలనే జిల్లాలో గణనీయంగా నేరాలు తగ్గాయని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదివారం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో బాగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భగా ఆదివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. వివిధ కేసులలో, విధులలో ప్రతిభ





కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, సోమన్న, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ మరియు సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# నారీ మొగించినది విజయ భేరి

**-ప్రదానోపాధ్యాయురాలు మాధవీ లత ఎంపిక**



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు :దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్యర్యంలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రదానోపాధ్యాయురాలు మాధవీ లత ఎంపికయ్యారు 2025 జనవరి 5న జరిగే సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఆమె పేరుతో ఈ జాతీయ ప్రతిభా అవార్డు ఇవ్వనున్నారు.గుంటూరు లో ఏర్పాటు చేసే సభలో ఎమ్మెల్సీ కె. ఎస్ లక్ష్మణ రావు తదితర పెద్దల చేతుల మీదగా ఇవ్వనున్నట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య తెలిపారు

ఉత్తమ ప్రతిభావంతురాలు:-నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయురాలుగా 20 సంవత్సరాలుగా పని చేస్తూ ఉత్తమ నాణ్యత ఆధునికత తో కూడిన విద్యావిధానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు బచ్ పన్ ఆక్టివిటీ అనే సరికొత్త సృజనాత్మకతో కూడిన విద్యను మొదటి సారిగా ప్రారంభించి, కొనసాగిస్తూ, సాధారణ ప్రతిభకల్గిన విద్యార్థులు సైతం మొదటి ర్యాంకులు తెచ్చేలాగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ధడంలో ఆమె చేస్తున్న నిర్విరామ కృషిని, సేవలను, క నబరచిన అంకితభావాన్ని, స్ఫూర్తిని గుర్తించిన దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల ఆర్గనైజేషన్ నిర్వాహకులు వీరిని గౌరవించి సావిత్రి భాయి పూలే జేతీయ ప్రతిభ అవార్డును ఇవ్వనున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్) వికేంద్రీకరణ

**ఈ సోమవారం (30-12-24) నుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో అమలు**

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి. కె ఐ.ఏ.ఎస్**



ఏలూరు, చీఫ్ బ్యూరో డిసెంబర్ 30 పల్లె వెలుగు ✓ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్ )ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కె, ఐ.ఏ.ఎస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్) అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు .

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు

లిప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తిచేశారు

## క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఆటల పోటీలు.



బేతంచెర్ల డిసెంబర్ 29 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణము నందున్న షాలేము చర్చి సీనియర్ ఫాస్టర్ విద్యారాజు ఆధ్వర్యంలో ఆదివారం నాడు తాడు లాగుడు, సూాన్, మ్యూజికల్ చైర్,కబడ్డీ తదితర ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ ఆటల పోటీలలో బాల బాలికలు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు,రాబోయే 2025 నూతన సంవత్సరం రోజున బహుమతులు అందజేయడం జరుగు తుందని షాలేము చర్చి సభ్యులు తెలిపారు.



# ఘనంగా నెహ్రూ యువ కేంద్రం 2024 ఉత్సవ్



## చెడును తరమాల్చిన బాధ్యత యువతదే - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు** :రామక ృష? డిగ్రీ కళాశాల నందు ఆదివారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర కర్నూలు - నంద్యాల డిస్ట్రిక్ట్ యువ ఉత్సవ్ -2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి , ప్రసన్న లక్ష్మి (ఎమ్ సి హెచ్ ఆఫీసర్,నంద్యాల జిల్లా), ఎ. పార్థసారధి రెడ్డి (ఎ బి వి పి,నంద్యాల),రాహుల్ గిరి రెడ్డి (డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్,నంద్యాల), కె ఎస్ అంకన్న , కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి గ, కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్రం నిర్వాహకులు, కళాశాల కార్యక్రమ నిర్వాహకులు %వీ%.శ్రావణి కుమారి, లలిత సరస్వతీ కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్వాగత న ృత్యంతో అతిధులను స్వాగతించి జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ఈనాటి కార్యక్రమానికి విచ్చేసిన మన నంద్యాల ఎంపీ అయిన డాక్టర్ బైరెడ్డి శబరి వేదిక పైన ఉన్న అతిథులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈనాటి యువతను ప్రోత్సహించడానికి ఒక యువనేత ఇక్కడికి రావడం ఎంతో ఆనందకరమైన విషయం. చాలా చిన్న వయసులోనే మన నంద్యాల జిల్లాకు ఎంపీగా ఎన్నికవ్వడం ఎంతో గర్వకారణమైన విషయం, బైరెడ్డి శబరి మాత్రమే కాకుండా వారి



తండ్రి కూడా ఒక రాజకీయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి, అలాగే వారి తల్లి కూడా ఎంతో విద్య పైన పరిజ్ఞానం, ఆలోచనలు కలిగిన వ్యక్తి, వారి తల్లి విద్యపై ఎంతో జ్ఞానం కలిగిన వ్యక్తి ఆమె గోల్డ్ మెడల్ కూడా సాధించారు. అలాగే వాళ్ళ కుటుంబంలో రాజకీయ పరిజ్ఞానం, విద్యా జ్ఞానం కలిగిన వ్యక్తులు ఎందరో ఉండడం, అటువంటి కుటుంబంలో నుండి శబరి ఎంపీగా మన జిల్లాకు ఎన్నికవ్వడం ఎంతో గొప్ప విషయం. మన ఈనాటి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విజన్ 2047,మన భారతదేశాన్ని 2047వ సంవత్సరాని

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు** నంద్యాల ఈ నెల 30వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 30వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నంద్యాల జిల్లాలో మిల్లి కౌన్సిల్ సేవలు విస్తరిస్తాం

## - ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ముఫ్తి ఖదీర్ మౌలానా షోయాబి నిజామి

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లాలో మిల్లి కౌన్సిల్ సేవలు విస్తరిస్తామని ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ముఫ్తి ఖదీర్ మౌలానా షోయాబి నిజామి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని రసూల్ మసీదులో ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సమాజాభివ ృద్ధి కోసం మిల్లి కౌన్సిల్ పాటుపడుతుందని, ముస్లిం మైనారిటీ ప్రజలకు ఉచితంగా విద్యనందించడం, వైద్యసేవలు, ప్రముఖ యూనివర్సిటీలో స్కాలర్ షిప్ పరీక్షలు నిర్వహించి ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. సమాజంలో పేదలకు ఉచితంగా అన్నం పెట్టడమే ఇస్లాం అభిమతమని, ఆ విధంగా మిల్లి కౌన్సిల్ సేవలను విస్తరించాలని ఆయన సభ్యులకు సూచించారు. మిల్లి కౌన్సిల్లో ఎవరైనా ముస్లిం మైనార్టీల అభివ ృద్ధి, అభ్యున్నతి కోసం సభ్యులుగా చేరవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మిల్లీ కౌన్సిల్లో నంద్యాల జిల్లా కార్యదర్శిగా ఎన్ఎండి ఫయాజ్, సహాయ కార్యదర్శిగా కౌన్సిలర్ ఎస్. తబ్రేజ్ లతో పాటు మీడియా



కార్యదర్శులుగా హాజీ సలాం, మజీద్ లతో పాటు పలువురిని కమిటీలో నియమించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ నంద్యాల జిల్లా గవర్నర్ మౌలానా అబ్దుల్ మజీద్, జిల్లా అధ్యక్షుడు జిఎం గోస్, కార్యదర్శి హాఫీజ్ సలీం పర్వేజ్, ఉపాధ్యక్షులు ఉస్మాన్ భాష, మస్తాన్, హాఫిజ్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల చిత్రకళారత్న అవార్డు అందుకున్న సాయి హవీష్




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 పల్లె వెలుగు** నంద్యాలకు చెందిన పల్లా రమేష్, స్వర? దంపతుల కుమారుడు సాయి హవీష్ 7వ తరగతి చదువుతున్నాడు. చిత్రకళలో కోటేష్ ఆర్ట్ అకాడమీ శిక్షణ పొందుతున్నాడు. నెల్లూరు లోని అమీర్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళ ప్రదర్శన మరియు పోటీలు నెల్లూరు లోని టౌన్ హాల్ లో ఈ నెల డిసెంబర్ 29 న ఆదివారం ఉదయం నుండి సాయంత్రం 6గంటల వరకు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు నంద్యాల కోటేష్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు వేసిన చిత్రాలు పంపడం జరిగింది. అందులో 8 మంది చిన్నారులు అవార్డ్స్ సాధించారు. అందులో సాయి హవీష్ కు ఎంతో ప్రతిష్టాత్మక మైన బాల చిత్రకళ రత్న అవార్డు సాధించాడు. ఈ అవార్డు కింద ప్యూర్ గోల్డ్ మెడల్, మెమంటో, సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సన్మానం చేసారు. ఈ సత్క కరం నెల్లూరు జిల్లా విద్యా శాఖ అధికారి బాలాజీ రావు గారు, ప్రముఖ వ్యాపార వేత్త, కళా సంఘాల అధ్యక్షులు అమరావతి క ృష? రెడ్డి గారు, అమీర్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు, ప్రముఖ చిత్రకారులు డాక్టర్ అమీర్ గార్ల చేతుల మీదుగా తీసుకున్నారు. పలువురు ప్రముఖులు హవీష్ ను అభినందనలు తెలిపారు.

# నంద్యాలలో ఘనంగా నిర్వహించిన టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్





**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు** :కర్నూల్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ నంద్యాల పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా తాతి రెడ్డి తులసిరెడ్డి ఏపీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి డిఎం గౌస్ కే బాలక ృష? ముఖ్య అతిథులుగా విచ్చేసినారు .తాతి తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు క్రీడాకారులు ఆడడం ఉంటానని తెలిపారు. ఇలాంటి క్రీడల వల్ల ద ృఢ శక్తి ఆత్మస్పర్యం పెంచుకోగలరని మేధాశక్తిని కూడా పెంచుకొని ఇప్పుడున్న వాతావరణం లో పిల్లలకు ఈ క్రీడా చాలా అవసరం జాతీయ స్థాయిలో పాల్గొని నంద్యాలకు మంచి పేరు తెచ్చాడని సబ్ జూనియర్ క్యాటగిరిలో జీవన్ కుమార్ అనే అబ్బాయికి ప్రైజ్ మనీ కూడా బహుమతిగా ఇచ్చి దీవించడం జరిగింది. జనవరి 30 31 ఫిబ్రవరి 1 వరకు జరిగే ఓపెన్ స్టేట్ మీట్ కాకినాడకు ఇవి సెలక్షన్ అని గౌస్ మాస్టర్ తెలిపారు .

బాలక ృష? రోటరీ క్లబ్ సెక్రటరీ క్రీడాకారులు జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఆడి పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు .సీనియర్ ప్లేయర్ వెంకటేశ్వర్లు బిలాల్ భాషా మెహబూబ్ భాష మహమ్మద్ రఫీ నాగన్న స్మాల్ గా జిల్లా స్థాయి నుంచి మూడు క్యాటగిరిలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్..

## 43 మంది మృతి




హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఉత్తర గాజాలోని హమాస్ చివరి కమాండ్ కంట్రోల్గా భావిస్తున్న కమల్ అద్వాన్ ఆసుపత్రిపై నిన్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) భీకర దాడులు జరిపింది. అలాగే, జబాలియా, హౌనస్, లాహియా ప్రాంతాల్లోనూ దాడులకు దిగింది. ఈ దాడుల్లో మొత్తంగా 43 మంది మ ృతి చెందారు.

ఆసుపత్రిపై జరిగిన దాడిలో 20 మంది హమాస్ ఫైటర్లు హతమయ్యారు. అలాగే, వైద్యులు, వైద్య సిబ్బంది సహా 240 మందిని నిర్బంధించింది. బందీల్లో ఆసుపత్రి డైరెక్టర్ అబూ సాఫియా కూడా ఉన్నారు. బందీల కళ్లకు గంతలు కట్టి ఆసుపత్రి ప్రాంగణంలో కూర్చోబెట్టడంతోపాటు ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న వారిని పెడరెక్కలు విరిచికట్టి అర్ధనగ్నంగా కూర్చోబెట్టిన వీడియోలు, ఫొటోలను స్థానిక మీడియా ప్రచురించింది.

కాగా, హమాస్ అతిపెద్ద కమాండ్ కంట్రోల్ ఈ ఆసుపత్రిలోనే ఉందని, అక్కడి నుంచే ఇజ్రాయెల్పై దాడులకు వ్యూహరచన చేస్తున్నట్టు ఇజ్రాయెల్ ఆర్మీ అనుమానిస్తోంది. తాజాగా బందీలుగా పట్టుబడిన వారిలో ఇజ్రాయెల్పై అక్టోబర్ 7న దాడిచేసిన ఉగ్రవాదులు ఉన్నారని, షకీద్ బెటాలియన్కు చెందిన హమాస్ ఫైటర్లు వీరిలో ఎక్కువమంది ఉన్నారని ఐడీఎఫ్ ప్రకటించింది. కాగా, ఆసుపత్రిలోని నిజమైన రోగులను చికిత్స కోసం సురక్షితంగా ఇండోనేషియా ఆసుపత్రికి తరలించినట్టు వివరించింది.

# పంటలకు ధృవీకరణ..

## ఇండ్ గ్యాప్ ధృవీకరణ.... ఏవో పవన్ కుమార్...

**వెలుగోడు డిసెంబర్ 29 పల్లె వెలుగు**

వెలుగోడు మండలంలో గుంతకందాల గ్రామం నందు గత ఖరీఫ్ 2024న నిర్వహించిన పొలంబడి వరికి ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ ధ్రువీకరణ పొందినట్లు ఏవో పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండ్ గ్యాప్ అమలుకు "సుస్థిర వ్యవసాయ-ఆహార వ్యవస్థలు" అనే కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలో సుస్థిర వ్యవసాయ-ఆహార వ్యవస్థలైన, మేలైన వ్యవసాయ పద్ధతులను, ఇండ్ గ్యాప్ ధ ృవీకరణ ద్వారా అమలు జరుగుతున్నాయని,

ఏపీఎస్ఓపిసీఏ సిబ్బంది రైతులకు గ్యాప్ సర్టిఫికేషన్ సేవలు అందించే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన క్లస్టర్ మండలాలలోని రైతులకు పొలంబడి అను రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రైతులకు గ్యాప్ సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహనను కల్పించి, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ఏఓ తెలిపారు.

ఉత్పత్తుల నాణ్యత పెంపు వ్యవసాయ కూలీల ఆరోగ్యం, వారి భద్రత, ఆర్థికంగా నిర?యాత్మక శక్తిని పెంచడం తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి సాధించడం, ఎక్కువ లాభం పొందడం, పంట దిగుబడుల స్థిరీకరణ, పర్యావరణ పరిరక్షణ వంటివి ఇండ్ గ్యాప్ ప్రమాణాల ముఖ్య ఉద్దేశాలు. గ్యాప్ (సువిధ వ్యవసాయ పద్ధతులు) సర్టిఫికేషన్ ద్వారా రైతులు నాణ్యమైన ప్రమాణాలతో పండించిన పంట దిగుబడులను,ఏపీఎస్ఓవిసీ అధికారుల బ ృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాణాలకు అనుగుణంగా ధ ృవీకరించారు, ఈ విధంగా రైతులు తమకు జారీ చేసిన "ధ ృవీకరణ పత్రముల" ఆధారంగా ప్రీమియం ధరకు వారికి నచ్చిన చోట దేశీయంగా మాత్రమే కాకుండా యూరప్, అమెరికాలతో సహా వందకు పైగా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసుకునే వెసులుబాటును కల్పిస్తుంది.

ఈ విధంగా రైతులకు ఇచ్చే గ్యాప్ సర్టిఫికేషన్ ను 'ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్' గా ఇతర దేశాలు గుర్తిస్తాయి. రానున్న రోజులలో ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ ప్రమాణాలను గ్లోబల్ గ్యాప్ సర్టిఫికేషన్ ప్రమాణాలతో సరిసమానం చేస్తారు. అప్పుడు రైతులు పండించిన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ప్రపంచ మార్కెటులో వాణిజ్య పరమైన డిమాండ్ అధికంగా ఏర్పడే అవకాశం ఉంటుందని ఏవో పవన్ తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాన్ని పొందడానికి క ృషిచేసిన వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి గుంతకందాల గ్రామ వ్యవసాయ సహాయకులు అప్సర్ అలీ మరియు పొలంబడి రైతులు సహకరించారు.



# రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణం విడుదల చేయాలి

**-ఏపి స్టూడెంట్స్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్**



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో నంద్యాల జిల్లా ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వేణు మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తార్ భాష రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ ఉత్తన్నకుమార్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించినటువంటి ఫీజు రీయింబర్స్ మెంట్, మరియు వసతి దీవన కు, సంబంధించి 2900 వందల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండటం వల్ల విద్యార్థులు కళాశాల యొక్క వేధింపులు వల్ల చదువుకోలేక నలిగిపోతున్నారని, ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు వీటిని చెల్లించి విద్యా వ్యవస్థకు తోడ్పాటు అందించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పి తెలియజేశారు.లేని పక్షంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పి హేమాద్రి యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తార్ భాషా తెలియజేస్తూ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ మరియు సంక్షేమ హాస్టల్ కు సంబంధించి మెస్ కాస్మోటిక్ చార్జెస్ సంబంధించిన బిల్లులు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రస్తుతం ఇస్తున్నటువంటి చార్జెస్ ఏం మాత్రం సరిపోక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కాబట్టి వారి యొక్క మెస్ చార్జీ బిల్లులు కూడా పెంచాలని చెప్పి డిమాండ్ చేశారు .అంతేకాకుండా నంద్యాల జిల్లా అధ్యక్షులు వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ స్టూడెంట్స్ జెఏసి విద్యా సమస్యల పోరాటంలో అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో ప్రాథమిక విద్య తో, పాటు ఉన్నత విద్యను కూడా సరైన గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పైన ఉందని మరోసారి గుర్తు చేశారు అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటిలో ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని యూనివర్సిటీల్లో వారికి వారే సొంతంగా పీజీసెట్ మరియు రీసెట్ సొంతంగా నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం ఉన్న ఒకే విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని వేణుమాధవ్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా పట్టణ అధ్యక్షులు శ్రీహరి మరియు శ్రీరామ్, మోహ,న్ రమేష్ ,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ





**-మైనర్లకు తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో కౌన్సిలింగ్**

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

నంద్యాల క్రైమ్ . డిసెంబర్ 29 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా అధ్యర్యంలో ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో ఆదివారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది మైనర్లు మోటార్ వాహన చట్టన్ని ఉల్లంఘించి వాహనాలు నడుపుచుండగా వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన మరియు తక్కువ వయస్సు ఉన్న వారందరినీ, వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కు పిలిపించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మైనర్లను డ్రైవింగ్ చేయడానికి అనుమతించడం వల్ల కలిగే తీవ్ర పరిణామాల గురించి మైనర్లు మరియు వారి తల్లిదండ్రులకు క్షుణ?ంగా కౌన్సెలింగ్ ఇచ్చారు.రోడ్డు ప్రమాదాలు జరగడం వలన కలిగే ప్రాణనష్టం మరియు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కుల గురించి వారికి తెలియజేయబడింది. ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి ఉండటం మరియు ప్రజలు సురక్షితం కాని పద్ధతుల్లో డ్రైవింగ్ చేయకుండా చూసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు.భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు జరగకుండా తమ పిల్లలను పర్యవేక్షించడం మరియు మార్గనిర్దేశం చేయడం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎమ్ వి చట్టంలోని నిబంధనల ప్రకారం ఉల్లంఘించిన వారందరికీ జరిమాన విధించడం జరిగింది.మరలా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈవిదంగా అవగాహన కల్పించడం ద్వారా రహదారి భద్రతను ప్రోత్సహించడం,రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష'ం జరుగకుండా ఉండేందుకు తోడ్పడుతుందని తద్వారా సురక్షితమైన ట్రాఫిక్ వాతావరణానికి దోహదపడుతుంది ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అభిప్రాయపడ్డారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లో కార్డెన్సర్స్ ఆపరేషన్





**-అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైమ్ . డిసెంబర్ 29 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున నంద్యాల వన్ టౌన్,కొలిమిగుండ్ల,జూపాడుబంగ్లా,నందివర్గం మొదలగు పోలీసు స్టేషన్ ల పరిదులలో స్థానిక పోలీసు అధికారులు వారి సిబ్బంది మరియు సిబ్బంది, బృందాలుగా ఏర్పడి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సదరు ఏరియా నందు నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 35 మోటార్ సైకిళ్ళతో పాటు 05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.అనంతరం స్థానిక గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాలు,రోడ్డు ప్రమాదాలు మొదలగువాటిపై అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి గొడవలు,అల్లర్లు జరగకుండా ఐక్యమత్యంతో జీవించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు మరియు కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.



# మంత్రి ఫరూక్ నిరాడంబరత

**-పూలదండలు, బొకేలు, శాలువలు తేవద్దు**

**-విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని తీసుకురండి**

**-నూతన సంవత్సర స్వాగతానికి పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్**



అమరావతి . డిసెంబర్ 29 . పల్లె వెలుగు రాష్ట్రంలో హంగు ఆరాటాలు లేకుండా నిరాడంబర తత్వంతో రాజకీయాల్లో ఉన్న అతి కొద్ది మందిలో ముందు వరసలో ఉండే నాయకుడు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో వివిధ మంత్రి పదవులు, శాసన మండలి చైర్మన్ గా ఉన్న సమయంలో కూడా తనకు 2o2 గన్ మెన్ల భద్రత అవసరం లేదని వెనక్కి పంపిన ప్రజా ప్రతినిధిగా, పోలీసు ఉన్నతాధికారుల విధి నిర్వహణ ఒత్తిడి మేరకు కేవలం ఒక్క గన్ మెన్ చాలు అ%శీ%టూ నిరాడంబరత చాటుకున్న వ్యక్తిగా ఎన్ఎండి ఫరూక్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలోనే 2025 ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకల స్వాగతానికి తన వద్దకు వచ్చే నాయకులు, అనుచరులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగానికి నిరాడంబరత్వం తో కూడిన ఫరూక్ ఇచ్చిన ఓ పిలుపు ఆకర్షిస్తోంది. కొత్త సంవత్సరం సందర్భంగా నంద్యాలలో మంత్రి క్యాంపు కార్యాలయానికి వద్దకు వచ్చి తనకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చేవారంతా ఖర్చుతో కూడుకున్న పూలదండలు, బొకేలు, ఖరీదైన స్వీట్లు, పండ్లు, శాలువలు తీసుకురావద్దని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. వీటిల్లో ఏ ఒక్కటి,రెండు తెచ్చినా రూ. 500 నుంచి రూ. 1000 కి మించి ఒక్కొక్కరికి ఖర్చు అవుతుందని, కేవలం నిమిషాల వ్యవధిలో దండలు బొకేలు ఇలాంటివన్నీ నేలపాలు కావడం, ఖర్చు వ ృధా తప్ప, ఎలాంటి ఉపయోగము లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పూలదండలు, బొకేలు లాంటి వాటిని తన వద్దకు తేవద్దని అందుకు ప్రతిగా తెచ్చే స్థోమత కలిగిన వారంతా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్లు, స్కెచ్ పెన్నుల సెట్లు, పెన్సిల్లు, రబ్బర్లు లాంటివి డజన్లు డజన్లు గా సెట్లుగా తీసుకువస్తే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక స్థోమత కలిగిన వారు కంప్యూటర్లు అందజేస్తే పేద విద్యార్థులకు అండగా నిలిచిన వారవుతారని, కొత్త సంవత్సరం వేళ దుబారా ఖర్చులకు పోరాదని మంత్రి ఫరూక్ సూచించారు.లి

**జనవరి 1న టపాసులు పూర్తిగా నిషేధం**

జనవరి 1న నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్ థియేటర్ వద్ద టపాకాయలు కాల్చవద్దని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుచరులకు సూచించారు. భారత మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మ ృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం వారం రోజులపాటు సంతాపదినాల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త సంవత్సరం మొదటి రోజున క్యాంపు కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చడం, కేకులు కట్ చేసే కార్యక్రమాలు, పూలదండలు శాలువాలు తో సన్మానాలు పూర్తిగా చేయరాదని నిర?యించారు.

## శ్రీ మద్దిలేటీ స్వామిని దర్శించుకున్న హంపి పీఠాది పతి



బేతంచెర్ల డిసెంబర్ 29 పల్లె వెలుగు నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం పరిధిలో గల ప్రముఖ వైష?వ క్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి వారిని, ఆదివారం నాడు హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి,శ్రీ మద్దిలేటీ నరసింహ స్వామి శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మ వార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు.శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ వేదంపండితులు, అర్చకులు శ్రీ విరూపాక్షి విద్యారణ్య భారతి స్వామి వారికి పూర? కుంభం తో స్వాగతం పలికారు.అనంతరం భారతిస్వామికి ఆలయ సాంప్రదాయాల ప్రకారం శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగిందని ఉప కమిషనర్, శ్రీ మద్దిలేటీ స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయాల్ యువర్ డీఎం కార్యక్రమం



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా లో ప్రయాణికుల సౌకర్యార్థము మరియు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయాణికుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు 30-12-2024 వ తేదిన సోమవారం ఉదయము 11.00 గంటల నుండి 12.00 వరకు నంద్యాల డిపో నందు “డయల్ యువర్ డి.యం ప్రోగ్రాం ” నిర్వహించబడునని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు.అందువలన ప్రయాణికుల సమస్యలు ఎవైన వుంటే నంద్యాల డిపో మేనేజరు యొక్క సెల్ నం.7382870767 కు తెలియచేయవలెను.

# రూ.100 సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా



**-టీడీపి సభుత్వం ఉంటే కార్యకర్తలకు తగిన గుర్తింపు**

**-నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 .పల్లె వెలుగు ):నంద్యాల కూరగాయల మార్కెట్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన :దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో 80 లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారని



సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలను ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు వుంటుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల కూరగాయల మార్కెట్ లో హర్షద్ , అజీమ్ , అబ్బాస్ , అన్వర్ , మాబు , అబూబక్కర్ , కరిముల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం టిడిపి కి కంచు కోట గా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు 50వేల సభ్యత్వాన్ని నంద్యాలలో పూర్తి చేసామని తెలిపారు. ఎన్ఎండి ఫరూక్ గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో నమోదుచేసి నంద్యాల నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందన్నారు . నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.



టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో , పట్టణాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచారని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పార్టీ సభ్యత్వాల్లో ఏమాత్రం వెనక పడకుండా నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.



## మండల ప్రజలు సైబర్ నేరస్తుల ఉచ్చులోపడవద్దు.

**సిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య**



పల్లె వెలుగు సిరివెళ్ల. సిరివెళ్ల మండల పరిధిలోని ప్రజలందరూ నూతన సంవత్సరం సమీపిస్తున్న వేళ సైబర్ నేరస్తుల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సిరివెళ్ల ఎస్సై పిరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరవానిలలో యువత ఆన్లైన్ గేమ్లపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని సైబర్ నేరస్తులు ఇదే అదనుగా భావించి మీరు ఆన్లైన్ గేమ్ లో నగదు బహుమతులు గెలుపు పొందాలని మీ బ్యాంక్ అకౌంట్ మీ వ్యక్తిగత పూర్తి వివరాలు తెలపాలని చరవాణి ద్వారా అడగడం లేదా మెసేజ్ లింకులు పంపడం జరుగుతుందని అలాంటి లింకులపై నొక్కి ఓపెన్ చేయరాదని వ్యక్తిగత సమాచారాన్ని అందించరాదని నూతన సంవత్సర సమీపిస్తున్న వేళ మీరు లక్కీ డ్రాలో గెలుపొందారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో రెట్టింపు లాభాలు పొందుతారని ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని మీ చరవానికి ఓటీపీ నెంబర్ వస్తుందని ఓటీపీ నెంబర్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ చెబితే చాలు అకౌంట్ లో డబ్బులు వేస్తామని సైబర్ నేరస్తులు చెప్పే మాయమాటలకు మండల ప్రజలు నమ్మి మోసపోవద్దని నకిలీ లోన్ యాప్ లలో తక్కువ వడ్డీతో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా సులభంగా రుణాలు తీసుకోవచ్చని సమాచారం అందజేస్తారని రుణాలు తీసుకున్న తర్వాత మీ వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేస్తారని అలాంటి నకిలీ లోన్ యాప్ లో జోలికి వెళ్లి రుణాలు తీసుకోరాదని మేము ఫలానా బ్యాంకులనుండి ఫోన్ చేస్తున్నాము. మీ బ్యాంక్ అకౌంట్ ఏటీఎం కార్డు బ్లాక్ అయింది నెంబర్ సరిచేయాలి మీ చరవాణిలో వచ్చే ఓటీపీ నెంబర్ చెప్పండి అని సైబర్ నేరగాళ్లు అడుగుతారని ఆర్బిఐ గుర్తింపు కలిగిన ఏ బ్యాంకు వారు మీ వ్యక్తిగత సమాచారాన్ని మరియు ఓటీపీ నెంబర్లు అడగరని అలాంటప్పుడు గుర్తుతెలియని వ్యక్తులతో మీ వ్యక్తిగత సమాచారం గానీ ఓటిపి నెంబర్ కానీ చెప్పి సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడి మోసపోవద్దని, పొరపాటున మండలంలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడిన వెంటనే1930కి డయల్ చేసి సమాచారం అందజేయాలని సిరివెళ్ల ఎస్ఐ పిరయ్య ఈ సందర్భంగా తెలియజేశారు

## బేతంచెర్లలో ముగిసిన జోనల్ స్థాయి ఆటల పోటీలు.



బేతంచెర్ల డిసెంబర్ 29 పల్లె వెలుగు . బేతంచెర్ల మండలం గొరుమానుకొండ ఎంజెపి హై స్కూల్ కాలేజీలో కర్నూలు, కడప, నంద్యాల జోనల్ స్థాయి ఆటల పోటీలు హోరా హోరిగా జరిగాయి.ఈ పోటీలు ఆదివారం నాటితో ముగిశాయి.కబడ్డీ ఖోఖో, వాలీబాల్,షటిల్ పోటీలు మరియు రన్నింగ్రేస్,షాట్ పుట్,డిస్కస్ త్రో,హై జంప్, లాంగ్ జంప్ తదితర పోటీలు జరిగాయి.



# విష్ణుస్వరూప్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి ఫరూక్





**-మిత్రుని పాడే మోసిన ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 29 .పల్లె వెలుగు ):తెలుగుదేశం పార్టీ కడప జిల్లా సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ చెన్నంశెట్టి రామచంద్రయ్య కుమారుడు చెన్నంశెట్టి విషు?స్వరూప్ ఆకస్మికంగా మ ృతి చెందడంతో వారి మ ృతదేహానికి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నివాళులు అర్పించారు.కడప నగరంలో చెన్నంశెట్టి విషు? స్వరూప్ పార్థివ దేహానికి నివాళులర్పించి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అప్పుడు, స్నేహశీలి, తెలుగుదేశం పార్టీ ఆవిరావం నుండి సహచర పార్టీ నాయకుడు చెన్నంశెట్టి రామచంద్రయ్య కుటుంబానికి జరిగిన లోటు తీర్చలేనిదని, ఎదిగిన కొడుకు ఇలా ఆకస్మాత్తుగా దూరమైపోవడం తట్టుకోలేని శోకం, ఈ కష్ట కాలంలో భగవంతుడు వారి కుటుంబానికి తోడుగా ఉండాలని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రార్థించారు.తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ చెన్నంశెట్టి విషు? స్వరూప్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి గొప్ప మనసున్న వ్యక్తి, ప్రజల మద్దతు ఉన్న నేత, ఉజ్వలమైన రాజకీయ భవిష్యత్ ఉన్న నాయకుడు వ్యక్తిగతంగా తనకు చిన్ననాటి స్నేహితుడు ఏంతో సన్నిహితులు ఈరోజు ఇలా ఆకస్మాత్తుగా మరణించడం తీవ్ర బాధాకరమన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ విషు? స్వరూప పాడే మోశారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు.



# 51వ మెగా వైద్య శిబిరం విజయవంతం



**నిరుపేదల సంక్షేమమే గురు రాజా విద్యాసంస్థల ధ్యేయం**

**రోగులకు ఉచిత మందులు పంపిణీ**

**10 ఎకరాల స్థలాన్ని ప్రజల కోసం వినియోగం**

**గురురాజ విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన సొంతూరు గ్రామస్తులు**

బనగానపల్లె . డిసెంబర్ 29 . పల్లె వెలుగు కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో 51వ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి, పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేసేందుకు గొప్ప అవకాశం కల్పించిందని వారున్నారు. ఇప్పటికీ వైద్యానికి కనీసం ఖర్చు పెట్టలేని స్థితిలో ప్రజలు నివసిస్తున్నారని ఆ విషయాన్ని గమనించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రజల సంక్షేమం కోసమే గురురాజా విద్యాసంస్థలు వెన్నంటు ప్రజలతోనే ఉంటామని తెలిపారు. నిరుపేదలకు సేవ చేసే అద ృష్టం ఆ భగవంతుడు ఇలా కల్పించారన్నారు.10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నామని అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. 51వ మెగా వైద్య శిబిరంలో 1400 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.





Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959